# అంబేడ్కర్ తత్వశాస్త్రం

(అంబేడ్కర్, సోక్రటీస్, ప్లేటో, బుద్ధుడు-తులనాత్మక పరిశీలన)



కత్తి పద్మారావు

లోకాయుత ప్రచురణలు

డా॥ కత్తి పద్మారావు

# అంబేద్కర్ తత్వశాస్త్రం

# అంబేడ్కర్ తత్వశాస్త్రం

## సోక్రటీస్, బుద్ధుడు, ప్లేటో, అంబేడ్కర్ తులనాత్మక అధ్యయనం

డా॥ కత్తి పద్మారావు



లోకాయత ప్రచురణలు

2011

# అంబేద్కర్ తత్వశాస్త్రం

సోక్రటీస్, బుద్ధుడు, ప్లేటో, అంబేద్కర్ తులనాత్మక అధ్యయనం

**డా॥ కత్తి పద్మారావు**


మొదటి ముద్రణ : జనవరి, 2006

రెండవ ముద్రణ : ఫిబ్రవరి, 2011

ప్రతులు : 2,000



హక్కులు రచయితవి ©



ముఖచిత్రం : అక్బర్

డిజైన్, బుక్ మేకింగ్ : జుగాష్విలి, 9848266384

లేఅవుట్ : సౌమ్య గ్రాఫిక్స్

ముద్రణ : కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాద్

ప్రతులకు

**కత్తి స్వర్ణకుమారి**

అంబేద్కర్ రీసెర్చ్ సెంటర్,
6-3-600/ఎ/2/1, ఎఫ్ 5, తేజస్విని అపార్ట్‌మెంట్స్,
హిల్‌టాప్ కాలనీ, ఎర్రమంజిల్, హైదరాబాద్ - 500 082.
ఫోన్ : 9849741695
E mail : padmaraokathi@yahoo.co.in

**కత్తి స్వర్ణకుమారి**

లోకాయత ప్రచురణలు, లుంబినీ వనం,
అంబేద్కర్ కాలని, పొన్నూరు- 522 124
ఫోన్ : (08643) 42840

వెల : **150 రూపాయలు**

గ్రంథాలయ ప్రతి : **300 రూపాయలు**



ఆత్మీయమైన తమ్ముళ్ళు

దళిత ఉద్యమ స్ఫూర్తి ప్రదాతలు

చైతన్య పూరిత వ్యక్తిత్వ శిల్పాలు

అకాలంగా మరణించిన అన్నదమ్ములు

**శ్రీ కొట్టే ప్రసాద్, కొట్టే ప్రభుదాసు**లకు

ప్రేమ పూర్వకంగా

శాశ్వత చిరునామా కోసం...

**అంకితం**

# రెండో ముద్రణకు ఒక మాట...

అంబేద్కర్ తత్వశాస్త్రం రెండో ముద్రణకు వచ్చి చాలా కాలమైనా వెంటనే ముద్రించలేకపోయాం. అంబేద్కర్ ఆలోచనల పట్ల, సందేశాల పట్ల ప్రజలు ఆసక్తిగా ఉన్నారు. అంబేద్కర్‌ని ఒక తాత్వికునిగా ప్రపంచంలోని అన్ని విశ్వవిద్యాలయాలు గుర్తించాయి. ప్రపంచ తాత్వికులతో ఆయనను పోల్చి చూస్తున్నారు. ఈ యుగం అంబేద్కర్‌ది. ఆధునిక బుద్ధునిగా ఆయన ఈ యుగాన్ని నడిపిస్తున్నారు. దళిత బహుజనులే కాక సమాజంలో ఉన్న అన్ని తరగతుల వారు అంబేద్కర్‌ని అర్థం చేసుకుంటున్నారు. అంబేద్కర్ ఒక తాత్విక విశ్వవిద్యాలయంగా ఒక మేధోసంపన్నుడుగా సమాజ పరిణామానికి దోహద శక్తిగా వెలుగొందుతున్నారు. ఈ పుస్తకం విశ్వవిద్యాలయాల స్థాయిలోనే కాక దళిత బహుజన సామాజిక, రాజకీయ వేత్తలకు కూడా ఒక రిఫరెన్స్ గ్రంథంగా ఉపకరిస్తుంది.

దళిత బహుజనులు తమ వ్యక్తిత్వాన్ని పెంచుకోవాలంటే అంబేద్కర్ తత్వశాస్త్రాన్ని అధ్యయనం చేయాలి. భారతదేశంలో బుద్ధుని తర్వాత సమాజ పునర్నిర్మాణ సూత్రాలనందించినది అంబేద్కరే. ఆయన గ్రంథాలతో గృహ గ్రంథాలయాన్ని రూపొందించుకోవటం వల్ల ఇంట్లో కుటుంబ సభ్యులు, పిల్లలు కూడా మంచి జీవన విధానాన్ని అలవర్చుకుంటారు.

నేను లోకాయత ప్రచురణలు ద్వారా సామాజిక విప్లవమూర్తి డా॥అంబేద్కర్, అంబేద్కర్ – గాంధీ, అంబేద్కర్ – మార్క్స్, పూలే, అంబేద్కర్ – బుద్ధుడు, అంబేద్కర్ – లోహియా (ముద్రణలో), అంబేద్కర్ తత్వశాస్త్రం అనే ఈ గ్రంథం తేవటం ద్వారా నన్ను నేను

పునర్నిర్మించుకో గలిగాను. ఎంతో విస్తృతమైన అధ్యయనం చేసే అవకాశం కలిగింది. ప్రపంచ తత్వవేత్తలను అంబేడ్కర్‌తో పోల్చి చూడటం వల్ల ప్రపంచంలోనే ఉన్నతమైన దార్శికుడని తెలుసుకో గలిగాను. ఆ విషయాన్ని సప్రమాణంగా సమాజానికి అందించ గలిగాను. అంబేడ్కర్ ఒక విశుద్ధమైన జీవనం గలిగిన బోధకుడు. ఆయనను అనుసరించడం వల్ల అధ్యయన శీలత, పోరాటశక్తి, పరిశోధనా పటిమ, సత్యనిష్ట ఏర్పడతాయి. అంబేడ్కర్‌ని ఎంత చదివితే అంత విజ్ఞాన సంపద లభ్యమవుతుంది. దళితుల జీవితంలో మార్పు రావాలంటే ఇంట్లో లైబ్రరీలు రూపొందించు కోవాలి. అంబేడ్కర్ చిత్రపటాలు పెట్టి ఆయన గురించి పిల్లలకు బోధించాలి. జీవన విధానంలో మార్పు రాకపోతే సమాజం మారదు. సమాజం మార్పు కోసం, అంబేడ్కర్ తత్వశాస్త్రం ఉపకరిస్తుందనే ప్రగాఢ విశ్వాసం నాకుంది. ఈ గ్రంథాన్ని ఆదరిస్తారని ఆశిస్తున్నాను. ఈ గ్రంథ పునర్ముద్రణలో పుస్తక రూపకల్పన చేసిన జుగాష్‌విలీకి, ముద్రించిన కర్షక ఆర్ట్ ప్రింటర్స్ వారికి కృతజ్ఞతలు.

*డా॥ కత్తి పద్మారావు*

28.01.2011

అంబేడ్కర్ రీసెర్చ్ సెంటర్,
6-3-600/ఎ/2/1, ఎఫ్ 5, తేజస్విని అపార్ట్‌మెంట్స్,
హిల్ టాప్ కాలనీ, ఎర్రమంజిల్, హైదరాబాద్ - 500 082.
ఫోన్ : 9849741695
E mail : padmaraokathi@yahoo.co.in

# కృతజ్ఞతలు

ఈ గ్రంథ రచనకు సంబంధించి మొదట కృతజ్ఞత చెప్పవలసింది ప్రపంచ మేధావి విల్‌డురంట్‌కి. నేను మా పెద్దోడు చేతన్ హైదరాబాద్ అబిడ్స్ పాత పుస్తకాల షాపుల్లో తిరుగుతుంటే 'ది లైఫ్ ఆఫ్ గ్రీస్' పుస్తకం కంటబడింది. ఫుల్‌స్కేప్‌లో 800 పేజీల పుస్తకం అది. అది చదివాక విల్‌డురంట్ గ్రీకు చరిత్రపై సమగ్రమైన కృషి చేశారనిపించింది. రాబర్ట్ బ్రిఫాల్ట్స్ 'ది మదర్స్' ప్రభావంతోనే 'పితృస్వామ్య వ్యవస్థలో స్త్రీ' పరిశోధిత గ్రంథం వ్రాయగలిగాను. విల్‌డురంట్ పుస్తకం చదివాక గ్రీకు తాత్వికులకు, బుద్ధునికి, అంబేద్కర్‌కు చాలా సామ్యం వుందనిపించింది. ఈ తాత్వికులను సమన్వయం చేద్దామనే వుద్దేశ్యంతో యీ రచన ప్రారంభించాను. అంబేద్కర్ మీద కృషి చేసిన వారిలో ధనంజయ్ కీర్‌కి, కుబేర్, లోఖాండే, డా॥డి.ఆర్. జాతవలకు కూడా కృతజ్ఞతలు చెప్పుకోవాల్సి వుంది.

ఈ పుస్తకానికి వ్రాతప్రతి లేదు. నేను చెప్తుండగా ఉమ కంపోజ్ చేసింది. రోజూ ఉదయం 10 గంటలకు డిక్టేషన్ ప్రారంభిస్తే మధ్యాహ్నం ఒకటిన్నరకు ఆపేవాణ్ని. మధ్యలో 11 గంటలకు ఒకసారి స్వర్ణకుమారి మా ఇద్దరికి టీ ఇచ్చేది. మధ్యాహ్నం రెండుగంటల రెస్టు. తరువాత రాత్రి 11.30 వరకు మరుసటి రోజు డిక్టేషన్‌కు ప్రిపేర్ అవ్వడం. ఇదీ పని, ఇలా సంవత్సరం ఆరు నెలలు జరిగింది. డిక్టేషన్ పూర్తైన తరువాత పెద్దగా చదివి, సబ్‌హెడ్డింగ్స్ పెట్టి, మరోసారి కంప్యూటర్ స్క్రీన్‌పైనే రచనను పెద్దగా చదివాను. డి.టి.పి వర్కు చేసిన ఉమకు కృతజ్ఞతలు. అప్పుడు పుస్తకాన్ని చంద్రశేఖర్ గారి చేతుల్లో పెట్టాను. రెండు, మూడు సార్లు చదివి ఫైనల్ కాపీ తయారు చేశారు. దుర్గం సుబ్బారావు రెండు రోజులు వుండి మొత్తం ఒకసారి చూశారు. వారిద్దరికి కృతజ్ఞతలు.

ఇక ఆర్థిక సహకారం అందించిన కె. విజయలక్ష్మి, ఎన్.గంగాధర్, డా॥వరికూటి అమృతపాణి, లయన్ హాజి షేక్‌బాబుసాహెబ్ గార్లకు కృతజ్ఞతలు. వీరందరి సహాయ సహకారాలపై పుస్తకం చివరలో వివరణాత్మక విశ్లేషణలను ఇచ్చాను. ఇది చరిత్రకు ఉపకరిస్తుంది. పుస్తకంతోపాటు దీన్ని వెలువరించిన

వీరు కూడా చరిత్రలో వుంటారు. ఇక ఆత్మీయులు కట్టా వినయ్‌కుమార్ గారు, నాగేశ్వరి గారి సహకారం మరువలేనిది. వారు వెన్నుదన్నుగా వుండి నన్ను నడిపిస్తున్నారు. 25 సంవత్సరాలుగా స్నేహం, ఆత్మీయత, మార్గదర్శకత్వాలను అందిస్తున్న మాన్యులు శ్రీ దేవరపల్లి మస్తాన్‌రావు గారికి కృతజ్ఞతలు. ఇక ఫోన్‌లో బి.ఎస్.రాములు గారు ఇచ్చే స్ఫూర్తి మరువరానిది. ఏ పత్రికలో వ్యాసం, కవిత కన్పించినా ఆయన వెంటనే ఫోన్‌చేసి అభినందన చెబుతారు. మిత్రులు వేమూరి సాయిగారు యీ కృషిని ప్రోత్సహిస్తూ వచ్చారు. లుంబినీవనానికి అండగా నిలబడే సోదరుల్లో సామాజిక చరిత్రకారుడు బొనిగల రామారావు ముఖ్యుడు. డబ్బులు పంపగానే ఆయన స్వయంగా రాజమండ్రి వెళ్ళి సూపర్‌ఫైన్ క్వాలిటీ మ్యాప్‌లితో పేపర్ బుక్ చేశాడు. పొన్నూరులో అండగా నిలుస్తున్న ఆత్మీయులు లయన్ మిరియాల బసవ కోటేశ్వరరావు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు. తమ్ముళ్లు వేము మాధవ్, పి. సుధాకర్, అక్కిదాసు జాషువాలకు కృతజ్ఞతలు. ప్రముఖ చిత్రకారుడు అక్బర్ బొమ్మగీసి ఇచ్చారు. ముద్రణా బాధ్యతను సృజనా ప్రింటర్స్ కె.చార్వాకుడు, అన్నవరపు రాజు, అందె రవి, అయ్యప్ప నిర్వహించారు. వీరందరికి కృతజ్ఞతలు. ముఖ్యమైన రిఫరెన్స్ పుస్తకాలు అందించిన సెంట్రల్ యూనివర్సిటి పొలిటికల్ సైన్స్ లెక్చరర్ ఎ.యం.రత్నం గారికి కృతజ్ఞతలు. ఈ రిసెర్చివర్కులో స్వర్ణకుమారి పాత్ర అద్వితీయమైంది. నిజంగా ఆమె కోపరేషన్ లేనిదే ఒక అడుగు ముందుకు వేయగలిగేవాణ్ణి కాదు. ఎందుకంటే ఈ రెండు సంవత్సరాలు నేను పెద్దగా బయటకు వెళ్ళలేదు. ఇంట్లో నిద్రపోయే టైమ్ తప్ప, కొన్ని పత్రికలకు వ్యాసాలు, కవితలు రాసినప్పుడు తప్ప, రోజంతా ఈ పనే చేశాను. మా అమ్మాయి సృజన, చేతన్, లోకాయత్ సెలవులకు వచ్చినప్పుడల్లా బుక్ రిఫరెన్స్‌కు సహకారం అందించారు.

ఈ పుస్తక రచనకు ఎందరో మేధావుల రచనలను పరిశీలించాను, వారందరికి కృతజ్ఞతలు. ఆసక్తి కలిగిన వారి కోసం ఆ పుస్తకాల వివరాలన్నీ చివర్లో ఇచ్చాను. ఈ మేధావుల కొటేషన్స్‌కు స్వేచ్ఛానువాదాలు ఇచ్చాను.

**కె.పి.ఆర్**

07-01-2006

## విషయ సూచిక


- పీఠిక ........................................................ 19
- సోక్రటీస్ స్థాయిలో అంబేద్కర్ ........................................ 35
- అంబేద్కర్ తాత్విక మూలం – సామాజిక వ్యథ ............................ 36
- ప్లేటో మనోవిశ్లేషకుడు ................................................ 36
- వ్యక్తిత్వ శిల్పం ........................................................ 37
- ఒత్తిడులకు లొంగని తాత్వికుడు ........................................ 37
- బహుముఖ వ్యక్తిత్వం .................................................. 37
- గ్రీకు తత్వవేత్తలు – అంబేద్కర్ .......................................... 38
- భావజాలంపై యుద్ధప్రకటన ............................................. 39
- సత్యాన్ని నిర్భయంగా చెప్పగలవాడే తత్వవేత్త ............................ 42
- మెథోనగరం ........................................................... 43
- సోక్రటీస్‌పై విల్‌డురంట్ విశ్లేషణ ........................................ 44
- జ్ఞానమనే తేనెతుట్టె .................................................... 45
- భారతీయుల సోక్రటీస్ .................................................. 46
- మనుస్మృతిని దగ్ధం చేసిన తాత్వికుడు .................................. 48
- జీవిత సమరం .......................................................... 51
- క్లిష్టతరమైన పరిశోధన .................................................. 52
- మానవ వాదానికి అడ్డుగోడ కులభావం .................................... 52
- సామాజిక తాత్వికుడు .................................................. 53
- ప్రజలంతా సంకరజాతి వారే ............................................ 54
- కులం అమానవభావం .................................................. 55
- అస్పృశ్యులకు ఉద్యమావసరం ............................................ 59
- హిందూమతంలో సంస్కరణ వాదాలు .................................... 60
- అంబేద్కర్‌పై రెనడే ప్రభావం ............................................ 61
- నడుస్తున్న గ్రంథాలయం ................................................ 62
- అధ్యయనమే ఒక తపస్సు .............................................. 63

- దళిత విద్యార్థులకు అంబేద్కర్ జీవితం పాఠశాల........................ 64
- కాలనిబద్ధుడు - అంబేద్కర్ ................................................ 66
- విద్యార్జనతో పాటు వ్యక్తిత్వ శిల్పం ........................................ 67
- భారతీయ మనో విజ్ఞానశాస్త్రం - అన్వయం ............................. 68
- జ్ఞానసముపార్జనకు అంబేద్కర్ మార్గం ................................ 69
- లండన్‌లో అంబేద్కర్ ........................................................ 71
- విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు .................................. 71
- లండన్ నుంచి మూక్‌నాయక్ పర్యవేక్షణ .............................. 72
- సత్యాన్వేషణలో అంబేద్కర్ ................................................ 74
- నాటక రంగంలో అంబేద్కర్ ............................................ 75
- ఇతర దేశాల విద్య - మెదడుకు పదును ................................ 77
- బౌద్ధ విప్లవం - సమకాలీనం ............................................ 81
- అంబేద్కర్ ఎందుకు బౌద్ధాన్ని తీసుకొన్నారు? ............................ 82
- బౌద్ధంలో అంతర్గతంగా మార్క్సిజం అంశాలు .......................... 85
- బౌద్ధం - ప్రయాణం - విస్తరణ ........................................ 85
- మానవ సంబంధాల నుండి తత్వశాస్త్రం ................................ 86
- సామాజిక దుఃఖం- తాత్విక పరిష్కారం ................................ 87
- మార్క్సిజం కంటే బుద్ధిజమే ఆచరణీయం .............................. 89
- వ్యక్తిత్వ శిల్పం ఒక ఆదర్శం ................................................ 91
- వ్యక్తి-సమాజం-సమతుల్యం ............................................ 92
- ఆధునిక బుద్ధుడు .......................................................... 93
- నియంతృత్వం జ్ఞానానికి శత్రువు ........................................ 95
- సోక్రటీస్, ప్లేటో స్థాయిలో అంబేద్కర్ .................................... 96
- జ్ఞానసముద్రం ప్లేటో ........................................................ 96
- ప్లేటో అకాడమి ............................................................ 98
- ప్లేటో సంభాషణా పద్ధతి .................................................. 99
- ప్లేటో, అంబేద్కర్ సామ్యం .............................................. 100
- జ్ఞానవంతుడైన అంబేద్కర్‌ని నిరాకరించిన హిందూ కమ్యూనిస్టులు...... 101
- మూడు సామ్రాజ్యవాదాలకు భిన్నమైన ఆలోచన........................ 102
- సోక్రటీస్‌లా సత్యనిష్ఠ ...................................................... 104

- అంబేద్కర్‌ని తాత్వికునిగా గుర్తించలేని అంధత్వం ...................... 106
- అంబేద్కర్ కూడా సోక్రటీస్‌లా తత్వజిజ్ఞాసే ............................... 107
- అంబేద్కర్‌కు ఎదురు నిలిచిన గాంధీ-సావార్కర్ ........................ 110
- మానసిక విప్లవావసరం ................................................. 110
- పాశ్చాత్యుల పై మనుస్మృతి-భగవద్గీతల ప్రభావం .................... 114
- వేదవాఙ్మయం - అంబేద్కర్ దృష్టి ........................................ 116
- గుజరాత్‌లో హిందూ హింసావాదం .................................... 119
- మనుస్మృతి అధ్యయనం ................................................ 120
- రాజ్యహింస - భగవద్గీత ప్రేరణ .......................................... 121
- భగవద్గీత ప్రత్యామ్నాయంగా - బౌద్ధ ఉద్యమం ........................ 122
- బౌద్ధ విప్లవానికి అంబేద్కర్ పిలుపు ..................................... 124
- బ్రాహ్మణవాదాన్ని అడ్డుకొన్న బౌద్ధ తత్వశాస్త్రం ........................ 124
- బి.జె.పి - రాజకీయ హింస ............................................. 125
- ఆర్.యస్.యస్ సాంఘిక హింస ......................................... 128
- మనుస్మృతి-భగవద్గీతల హింసా బోధ ................................. 128
- భగవద్గీతపై అంబేద్కర్ విశ్లేషణ ......................................... 129
- మనువాదం - అధ్యయనం ............................................. 131
- ఆంధ్రలో ప్రజా ఉద్యమం ............................................. 132
- కులాల పరిధులను చెరిపి వేసిన బౌద్ధం ............................... 133
- బౌద్ధ వాఙ్మయాన్ని తగులబెట్టిన హిందూ హింసావాదులు ............ 134
- హిందూ వాదం - బానిసత్వం ......................................... 134
- అంబేద్కర్ బౌద్ధం - దళితుల పాఠశాల ................................ 135
- అంబేద్కర్ తర్కం .................................................... 136
- రాజ్యాధికారం కీలకం - అంబేద్కర్ ....................................... 137
- రాజ్యాధికారంపై - అంబేద్కర్ ఆలోచన ............................... 139
- అంబేద్కర్ సామాజిక రాజకీయ శాస్త్రం ................................ 140
- హిందూమత సంకెళ్ళు ............................................... 142
- మానసిక విప్లవం-ప్రబోధం ........................................... 143
- కులచట్రాన్ని బిగిస్తున్న వివాహ పద్ధతి ................................. 144
- హిందూవాదం నుండి బయటపడని బి.సిలు ............................ 145

- సమాజంపై మాయావాదం ప్రభావం .................................. 146
- బి.సిలు బౌద్ధం స్వీకరించాల్సిన అవశ్యకత .................................. 147
- అంబేద్కర్ ఆశయాల్లో బి.సిలు నడవాలి .................................. 147
- హిందూ రాజుల బాటలో ముస్లిం రాజులు .................................. 149
- ప్రత్యామ్నాయ వాఙ్మయ సృష్టి .................................. 150
- అంబేద్కర్ తాత్విక యుద్ధం .................................. 151
- కపిలుని సాంఖ్య సిద్ధాంతం .................................. 152
- దళితుల జీవన శైలిలో మార్పురావాలి .................................. 155
- ప్రపంచ మానవులుగా ఎదగాలంటే? .................................. 157
- నేను హిందువుణ్ని కాను .................................. 158
- బౌద్ధాన్ని అనుకరించిన హిందూవాదం .................................. 160
- అంబేద్కర్ ఆర్థిక దృక్పథం .................................. 162
- అంబేద్కర్ జాతీయవాద పోరాటం .................................. 165
- మహాయాత్రికుడు .................................. 167
- గాంధీ మీద పాశ్చాత్యుల భ్రమలు .................................. 169
- ధనాధిపతుల గుత్తస్వామ్యం .................................. 170
- తిలక్ హిందూ జాతీయవాదం .................................. 173
- భారతదేశ విముక్తికి అంబేద్కర్ మార్గం .................................. 174
- అంబేద్కర్ - మార్క్స్ .................................. 175
- సిద్ధాంతం-పోరాటం-సంఘర్షణ .................................. 176
- స్టేట్స్ అండ్ మైనార్టీస్ వివరణ .................................. 178
- రెనడే-గాంధీ-జిన్నాల పై వివరణ .................................. 179
- అంబేద్కర్ లౌకిక దృక్పథం .................................. 180
- గాంధీ కంటె రెనడే గొప్పవాడు .................................. 182
- అంబేద్కర్ తిరుగుబాటు .................................. 183
- ఉద్యమానికి మూలబీజం జీవితం .................................. 184
- దళిత ఉద్యోగుల్ని ప్రశ్నించిన అంబేద్కర్ .................................. 185
- అంబేద్కర్‌ని అభినందించిన నంబూద్రిపాద్ .................................. 188
- దళిత ప్రజా ప్రతినిధులు కీలుబొమ్మలు .................................. 189
- గాంధీ-జిన్నా మత రాజకీయాలు .................................. 190

- అంబేద్కర్‌లో రెనడే గుణాలు ............................................ 191
- రాజ్యాంగ పరిశోధనలో-అంబేద్కర్ బహుముఖీనత ........................ 192
- దళితులకు బి.సి, యస్.టిలతో కలిసిన రాజకీయ పార్టీ అవసరం .... 194
- గెయిల్ ఓమ్‌వెట్ విశ్లేషణ .................................................. 195
- రెనడే-ఫూలేల సమన్వయం ................................................. 196
- శూద్ర-అతిశూద్రుల ఐక్యత ................................................. 198
- బి.సిల్లో హిందూవాదం ........................................................ 201
- అంబేద్కర్ ఫూలే బాటలో బి.సిలు ........................................ 202
- భూమి కొనుగోలు పథకం-అంబేద్కర్ ప్రతిపాదన ........................ 205
- మహర్లు-సైనిక జాతి ........................................................... 206
- కబీర్ తత్వాలు పాడే అంబేద్కర్ తండ్రి ..................................... 208
- సౌశీల్యవతి అంబేద్కర్ తల్లి .................................................. 208
- అమ్మను కోల్పోయిన కుమారుడు ............................................ 210
- అంబేద్కర్‌పై తల్లిదండ్రుల ప్రభావం ...................................... 210
- అంబేద్కర్-మార్క్స్ పెరిగిన పరిస్థితులు - విశ్లేషణ ......................... 212
- సామాజిక న్యాయపోరాటానికి సమాయత్తం ................................. 214
- దళితులకు కాంగ్రెస్ వలన ప్రయోజనం లేదు .............................. 217
- యస్.సి, బి.సిల రాజకీయ ఐక్యతా ప్రతిపాదన ............................ 218
- ప్రజాస్వామ్య, సామ్యవాద సమన్వయకర్త అంబేద్కర్ ..................... 222
- వ్యవసాయ విప్లవానికి పిలుపు ............................................... 223
- కుల పంచాయితీ రాజ్యం ..................................................... 225
- స్టేట్ సోషలిజం ................................................................... 225
- క్రమశిక్షణ కలిగిన త్యాగశీలి - వ్యక్తిత్వ శిల్పం ............................ 228
- అంబేద్కర్-సోక్రటీస్ ............................................................ 228
- ప్రైవేటీకరణపై విశ్లేషణ ....................................................... 229
- అంబేద్కర్‌పై వివిధ మేధావుల ప్రభావం ................................... 230
- రాజ్యాంగసభలో అంబేద్కర్ ................................................. 230
- సోక్రటీస్‌తో పోలిన త్యాగం ................................................. 231
- విశ్వదార్శనికుడు-అంబేద్కర్ ................................................ 232
- అంబేద్కర్ ఆర్థిక శాస్త్రం ....................................................... 233

• పత్రిక ప్రభంజనం ........ 236
• నిర్మాణకర్త అంబేడ్కర్ ........ 237
• వ్యవసాయంపై అంబేడ్కర్ ఆలోచనలు ........ 239
• సామాజిక ఆర్థిక సమతుల్యత ........ 240
• కులభావనలోని పట్టు ........ 241
• బ్రాహ్మణ వ్యతిరేక భావజాల రూపకర్త ........ 243
• బ్రాహ్మణులకు భూమి ఎలా వస్తుంది? ........ 243
• రాజులు బ్రాహ్మణుల కిచ్చిన దానాలు ........ 245
• నేలబిడ్డలపై బ్రాహ్మణుల ద్వేషం ........ 247
• ఆనాటి నుండి ఈనాటికీ బ్రాహ్మణుల దోపిడీ ........ 248
• ప్రజాస్వామ్య నీతి – బౌద్ధం ........ 249
• బౌద్ధం – కులనిర్మూలన ........ 250
• దక్షిణాపథం – విశిష్టత ........ 251
• స్మృతులు పేర్కొన్న దక్షిణాపథ చాతుర్వర్ణేతరులు ........ 251
• సంకర వర్ణం స్మృతుల సృష్టి ........ 253
• అంబేడ్కర్ పరిశోధనలో కులం ........ 253
• ఛత్రపతి సాహూమహరాజ్ – క్షత్రియుల్లో సంస్కృతి ........ 255
• అంబేడ్కర్ ఆదర్శంగా సాహు ........ 257
• సాహు ప్రశంసలను అందుకున్న అంబేడ్కర్ ........ 257
• దళిత జాతులపై అంబేడ్కర్ ప్రకటన ........ 258
• స్వాతంత్ర్యం వచ్చాక కుల మృగాలతో పోరాడటం కష్టం ........ 259
• సమాజానికి ఎదురీత నేర్పిన అంబేడ్కర్ ........ 260
• రవిదాస్ బ్రాహ్మణ వ్యతిరేక పోరాటం ........ 262
• పోతులూరి వీరబ్రహ్మం – కుల వ్యతిరేక పోరాటం ........ 263
• పోతులూరి వీరబ్రహ్మం జీవన సత్యాలు ........ 264
• మానవతా దార్శనికుడు – కబీర్ ........ 265
• సోక్రటీస్ తాత్విక నీతి ........ 265
• సోక్రటీస్–అంబేడ్కర్–బుద్ధుడు ........ 266
• బుద్ధుడిని, సోక్రటీస్‌ని అంబేడ్కర్ అన్వయించిన తీరు ........ 267

- అంబేద్కర్ బౌద్ధాన్ని ఎందుకు అనుసరించారు? ........................ 269
- బౌద్ధమత స్వీకారానికి సమాయత్తత ........................................ 269
- బౌద్ధ రాజకీయ పోరాటం ................................................... 271
- అంబేద్కర్ బోధకుడేకాదు, నిర్మాణకర్త కూడా ........................... 272
- అంబేద్కర్ నిర్మాణాత్మక ఉద్యమం ......................................... 273
- పాశ్చాత్య తత్వవేత్తలు - అంబేద్కర్ అన్వయాలు ...................... 274
- హిందూమతాన్ని పునాదులతో కూల్చే బౌద్ధం .......................... 275
- సోక్రటీస్ స్థాయిలో అంబేద్కర్‌ను చూడలేని గుడ్డితనం ................ 277
- సోక్రటీస్ ఆత్మగౌరవం ............................................................ 278
- చచ్చిన జంతుమాంసం తినొద్దు - అంబేద్కర్ ప్రబోధం .............. 280
- సోక్రటీస్ మరణంలో యుద్ధప్రియత ...................................... 283
- బౌద్ధాన్ని సమకాలీనం చేసిన అంబేద్కర్ ................................ 284
- బౌద్ధ స్వీకారం ద్వారా ఆర్థికాభివృద్ధి ..................................... 285
- అంబేద్కర్‌ది దీర్ఘకాలిక ప్రణాళిక .......................................... 285
- బౌద్ధాన్ని అనుసరించిన క్రైస్తవం ......................................... 286
- హిందూమతంలో ఉండటం అంటే అందులో బంధీలుగాఉండటమే.. 287
- బౌద్ధ నిర్మాణ సూత్రాలు - సామాజిక అవసరం ....................... 288
- మార్క్సిజాన్ని అనుసరించేవారు బౌద్ధాన్ని కూడా అనుసరించాలి....... 289
- విద్యాలయాల నిర్మాణం - అంబేద్కర్ .................................. 289
- విమర్శను ఎదుర్కొని నిలిచిన అంబేద్కర్ ................................ 290
- అంబేద్కర్ మార్గంలో భాగ్యరెడ్డి వర్మ ....................................... 291
- నాయకత్వ నిర్మాణ దక్షత .................................................... 292
- శిష్యులు - విద్యా వ్యక్తిత్వ శిల్పాలు ....................................... 295
- జాతిని ఉత్తేజపరిచిన అంబేద్కర్ సభలు ................................. 296
- జ్యోతిభా ఫూలే ఉద్యమ స్ఫూర్తి ........................................... 298
- మార్క్సిస్టులు అంబేద్కర్‌ని అనుసరించాలి ............................. 299
- దళితులపై ఈనాటికీ హిందూమత ప్రభావం ........................... 300
- దళితులు - వ్యసనాలు ......................................................... 300
- బౌద్ధతత్వవేత్తలు - జ్ఞానతృష్ణ ................................................ 300

- హిందూవాద దండనీతి ..................................................... 301
- దళితులపై హిందూ పునరుద్ధరణ వాద ప్రభావం ...................... 301
- దళిత కవితోద్యమం - తాత్వికత .......................................... 303
- దళిత కవిత్వంపై మహాత్మాఫూలే, అంబేద్కర్ సిద్ధాంతాల ప్రభావం.... 304
- దళితుల రాజకీయ పార్శ్వం ................................................ 307
- అంబేద్కర్ ఆర్థిక శాస్త్రం - ప్రామాణికత ................................. 310
- దళితులు - యుద్ధజాతి ...................................................... 310
- అంబేద్కర్ దళితుల విముక్తిదాత - రామమనోహర్ లోహియ ........ 311
- హిందూ వ్యవస్థలోని ఆలోచనా విధానాల వర్గీకరణ .................... 312
- హిందూ మేధావుల చోరత్వం ............................................... 313
- వేదాధికారాన్ని నిలదీసిన శూద్రులెవరు? ................................ 314
- షడ్దర్శనాలకు ఈశ్వరాన్వయం ............................................. 315
- ఋగ్వేద శ్లోకాలలో సృష్టి సిద్ధాంతం ..................................... 316
- బ్రాహ్మణ శాసనకర్తలు - శూద్రులపై కఠిన శాసనాలు ................ 318
- శూద్రులను ఉక్కుపాదంతో అణచిన బ్రాహ్మణులు ...................... 319
- శూద్రులు తప్పక అధ్యయనం చేయాల్సిన గ్రంథం ..................... 321
- ఇప్పటికీ బ్రాహ్మణవాద భావజాలంలోనే శూద్రులు ..................... 322
- శ్రమ శ్రామికులది - దక్షిణ బ్రాహ్మణులది ................................ 323
- బి.సిలు మహాత్మాఫూలే సిద్ధాంతాల్లో నడవాలి .......................... 324
- బి.సిల్లోనూ అస్పృశ్య భావం .............................................. 325
- బౌద్ధులే సరైనమార్గం ...................................................... 326
- ప్రత్యామ్నాయ మేమిటి? .................................................... 327
- సోక్రటీస్ లానే అంబేద్కర్ కూడా త్యాగాల నిధి ......................... 329
- అంబేద్కర్ తాత్విక శిబిరాలు.............................................. 337
- ఈ గ్రంథ రచనకు ఉపకరించిన గ్రంథాలు ............................ 347
- కత్తి పద్మారావు గారి జీవిత విశేషాలు ................................. 355
- కత్తి పద్మారావు గారి గ్రంథాలు ......................................... 359

# పీఠిక

'అంబేడ్కర్ తత్వశాస్త్రం' అనే ఈ గ్రంథం కోసం ఒక ప్రక్క పాశ్చాత్య తత్వవేత్తలను, మరొక ప్రక్క భారతీయ తాత్వికుల్ని అధ్యయనం చేశాను. ఈ అధ్యయనం రెండు దశాబ్దాలుగా జరిగింది. అటు గ్రీకు తత్వశాస్త్రానికి దీపస్తంభాలుగా వున్న సోక్రటీస్, ప్లేటో ఆలోచనల్ని, ఇటు భారతీయ తాత్వికుల్లో హిమవత్ పర్వతంగా వున్న అంబేడ్కర్‌ను సమన్వయం చేస్తూ, బుద్ధుని తత్వశాస్త్రాన్ని ఇందులో కూర్చడం ఒక శాస్త్రీయమైన పని అనక తప్పదు. రాసింది 320 పేజీలైనా చదివింది మాత్రం వేలాది పేజీలు. ఎన్నో గ్రంథాల అధ్యయనంతో పాటు కొన్ని భావాలు జీవితంలోనివి, అనుభవంలోనివి. ఎంతో ముఖ్యమైన అంశాల సమీకరణ ఈ పుస్తకంలో జరిగింది.

ఈ గ్రంథం తత్వశాస్త్రాన్ని అభిలషించే వారందరికి ఒక దిక్సూచిలా వుంటుంది. ముఖ్యంగా దళిత బహుజనులకు ఒక జీవన క్రమాన్ని, ఒక విశ్లేషణా పద్ధతిని, ఒక తాత్విక అధ్యయనాన్ని ఈ గ్రంథం కలిగిస్తుంది. అంబేడ్కర్ తాత్విక రూపాన్ని పూర్తిగా ఆవిష్కరించడం కోసమే ఈ గ్రంథం రాయడం జరిగింది. సోక్రటీస్ వ్యక్తిత్వమే అంబేడ్కర్‌ది కూడా. అయితే భారతీయులు కులతత్వం వల్ల అంబేడ్కర్‌ని ఆ స్థాయిలో గుర్తించలేకపోయారు. ఫలితంగా భారతీయులు జ్ఞానపరంగా చాలా కోల్పోయారు. ఒక జ్ఞానసంపన్నుణ్ణి అంచనా వేయడంలో భారతీయులు ఎప్పుడూ వెనుకబడే వున్నారు. ఆయన ఔన్నత్యాన్ని నిజాయితీతో చూపించటమే ఈ గ్రంథంలో నేను చేసిన పని. మొత్తం ప్రపంచంలో అత్యున్నతులైన ముగ్గురి తాత్విక అంశాలతో పాటు వారి వ్యక్తిత్వాలకు సమతుల్యంగా అంబేడ్కర్‌ని ఇక్కడ విశ్లేషించాను. వారిలో ఒకరు సోక్రటీస్, ఇంకొకరు ప్లేటో, మరొకరు బుద్ధుడు. ఈ ముగ్గుర్నిగాక ఇంకా ఎన్నో తాత్విక అంశాలు, ఆయా దేశ కాల పరిస్థితులను నేను విశ్లేషించాను. ఇది క్లిష్టమైన

పని అయినా అందులో నేనొక అనుభూతిని, ఒక జీవన సౌందర్యాన్ని అనుభవించాను. నన్ను నేను పునర్నిర్మించు కోవడానికి, నా వ్యక్తిత్వాన్ని పదును పెట్టుకోవడానికి ఈ గ్రంథ రచన ఎంతో ఉపయుక్తమైంది. గ్రంథం రాయటం అంటే గ్రంథంలో వుండే అంశాలకు ప్రభావితమవ్వటమని అర్థం. అంబేడ్కర్ రాసిన 'గాంధీ, జిన్నా, రెనడే' వ్యక్తిత్వ నిరూపణలో గొప్ప పుస్తకం. ఒక వ్యక్తిత్వాన్ని ఎంతో నిష్పాక్షికంగా, వివేచనతో, హేతుబద్ధంగా అంచనా వేయాలి. అంబేడ్కర్ విషయంలో భారతీయ కమ్యూనిస్టులు, హిందూవాదులు, సాంప్రదాయక పార్టీల వారు ఈ పనిని నిజాయితీగా చేయలేకపోయారు. కారణం ఆయన మీద వారికి వున్న కులభావం. 'ఒక అస్పృశ్య కులం నుండి వచ్చినవాడు భారతీయ తత్వశాస్త్రానికి నిర్దేశకుడు ఎలా కాగలడు?' అనే భావం వారిని ఆయన వైపుకు కనులెత్తి చూసే నిష్పాక్షికత నుండి ప్రక్కకు తోసింది. ఈ కళ్ళతోనే పాశ్చాత్యులు కూడా అంబేడ్కర్‌ని చూడవలసినంత వున్నత దృష్టితో చూడలేకపోయారు. తత్వశాస్త్ర గ్రంథాల్లో భారతీయ మేథావులు ఆయనకు చోటు కల్పించలేదు. ఈ విషయంలో వారు భావపరమైన అస్పృశ్యతను పాటించారు. ఒక వివేకానందుడికి, ఒక రామకృష్ణ పరమహంసకు, ఒక అరవిందుడికి, చివరకు జిడ్డు క్రిష్ణమూర్తికి ఇచ్చిన స్థానాన్ని కూడా వీరు అంబేడ్కర్‌కి ఇవ్వలేదు. వేదాంతుల్ని తాత్వికులుగా, తాత్వికుల్ని కేవలం సామాజిక తిరుగుబాటుదారులుగా హిందూ మేథావులు పేర్కొంటూ వచ్చారు. ఇది అభ్యుదయ బ్రాహ్మణవాదులు చేసిన ఉద్దేశ్యపూర్వక వక్రీకరణ. వారి ఈ తప్పిదం స్థాయిని మనం అంచనా వేస్తే ప్రాచీన భారత తాత్విక చరిత్రలో చార్వాకుల మీద జరిగిన దాడి అంబేడ్కర్ మీద కూడా జరిగింది అనవచ్చు. కొన్ని సందర్భాల్లోనైనా చార్వాకుల్ని పేర్కొంటూ వచ్చారు, కాని అంబేడ్కర్‌ని సందర్భం వచ్చినా కనీసం పేర్కొనడానికి కూడా వీరు ఇష్టపడటం లేదు. పేరు పేర్కొంటే ఆయన ఎక్కడ గుర్తింప బడతాడో అన్నంత అస్పృశ్యతను వీరు పాటిస్తున్నారు.

విశ్వవిద్యాలయ స్థాయిలో, ఆధునిక భారతీయ తత్వశాస్త్ర పాఠ్యాంశాల్లో అంబేడ్కర్ లేరు. కమ్యూనిస్టులు తమ రాజకీయ పాఠశాలల్లో అంబేడ్కర్‌ని ఒక బూర్జువా మేథావిగా చెప్పారు. ఇక ఆర్.ఎస్.ఎస్ అంబేడ్కర్ భావజాలాన్ని హిందూకరించాలని పెద్ద ప్రయత్నం కొనసాగిస్తోంది. ఇటీవల ఒక టి.వి.చానల్ చర్చలో ఒక బ్రాహ్మణ వామపక్ష మేథావి అంబేడ్కర్‌ని సంస్కర్త అని పేర్కొనడం నివ్వెరపాటు కలిగించింది. బ్రాహ్మణులుగా పుట్టిన చాలా మంది మేథావులు ఆయన మీద పుట్టుకతో ద్వేషాన్ని

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=237**

* * *